క్లుప్తంగా

800 మంది రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ


పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్న సర్పంచ్ నాగేశ్వరరావు

మాడుగుల రూరల్: వంటర్లపాలెంలో మంగళవారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష కార్యక్రమంలో భాగంగా 800 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరైనట్లు సర్పంచ్ అల్లాడ నాగేశ్వరరావు తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలు దండి నాగరత్నం, వీఆర్వో కోరుకొండ అప్పారావు, వీఆర్ఏ దోనిచిన అప్పారావు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఉద్యోగుల సంఘం బాసట


బాధిత కుటుంబాలకు నగదు అందజేస్తున్న ఉద్యోగ సంఘం ప్రతినిధులు, సర్పంచ్

దేవరాపల్లి: బోయిలకింతాడలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తుంపాల అప్పారావు, మోపాడ తాతారావు కుటుంబాలకు స్థానిక ఉద్యోగుల సంఘం బాసటగా నిలిచింది. నిరుపేదలైన రెండు కుటుంబాలకు రూ.7 వేల చొప్పున మంగళవారం అందజేసింది. బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ఉద్యోగులను గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉద్యోగల సంఘం ప్రతినిధి నారంశెట్టి సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ బూరె బాబూరావు, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ వైస్ చైర్మన్ కొప్పాక కాసుబాబు, మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ అన్నం రామునాయుడు, మాజీ సర్పంచ్ కొమార బాబూరావు పాల్గొన్నారు.

సమ్మెదలో 60 మందికి వైద్య పరీక్షలు

- ఐదుగురికి విషజ్వర లక్షణాలు


రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి పూజ్యమేఘన

దేవరాపల్లి: సర్పంచ్ దొమ్మంగి బోడమ్మ ఆధ్వర్యంలో చింతలపూడి సచివాలయం పరిధి సమ్మెద గిరిజన గ్రామంలో దేవరాపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యాధికారి-2 ఇ. పూజ్య మేఘన 60 మంది రోగులను పరీక్షించారు. వీరిలో ఐదుగురికి విషజ్వరాలు ఉన్నట్టు గుర్తించి రక్త పూతలను సేకరించారు. పలువురు బీపీ, సుగర్ వ్యాధి గ్రస్తులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం జ్వరాలు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఏఎన్ఎం లక్ష్మీదేవి, హెల్త్ అసిస్టెంట్ సిహెచ్. కృష్ణ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హోమియో వైద్యశాల మరమ్మతులు ప్రారంభం


వైద్యశాలను పరిశీలిస్తున్న సర్పంచ్ సంజీవిరావు

మాడుగుల రూరల్: ఎం.కోడూరు ప్రభుత్వ హోమియో వైద్యశాలకు ఆయుష్మాన్‌భవ కార్యక్రమంలో భాగంగా రూ.3.85 లక్షలు మంజూరయ్యాయని సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు తెలిపారు. వీటితో వైద్యశాల తలుపులు, గచ్చులు, సీలింగ్, బాత్రూమ్‌ల నిర్మాణం, తదతర పనులు చేస్తామన్నారు. శిథిలావస్థకు చేరిన వైద్యశాల మరమ్మతులకు నిధులు మంజూరుకు కృషి చేసిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. వైద్యాధికారి, సిబ్బందితోపాటు గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన

గొలుగొండ: జగనన్న ఆరోగ్య సురక్షపై వైద్య సిబ్బంది మంగళవారం ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. సీహెచ్‌వో బి.జె.ఎల్ ప్రసాద్ ఆధ్వర్యంలో పాకలపాడులో ప్రచారం నిర్వహించారు. ఈనెల 30న ఏటిగైరంపేటలో వైద్య శిబిరానికి రోగులంతా రావాలని కోరారు.


మాకవరపాలెం: కొత్తవీధిలో పూజలు చేస్తున్న భక్తులు


రోలుగుంట: స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు


కె.కోటపాడు: పాచిలవానిపాలెంలో సామూహిక వినాయక పూజల్లో పాల్గొన్న మహిళలు


మాడుగుల రూరల్: జె.డి.పేటలో వినాయక పూజలు చేస్తున్న చిన్నారులు, వైస్ ఎంపీపీ రాజారామ్, సర్పంచ్ కృష్ణమూర్తి

గౌరీనందన గజానన

హిందూ ధర్మంలో ఆరాధించే తొలి దైవం.. సకల దేవతాగణాలకు అధిపతి లంబోదరుడికి ఊరూవాడా ప్రణమిల్లింది. వీధివీధినా కొలువుదీరిన స్వామివారిని పూజిస్తోంది. వినాయక నవరాత్రుల సందర్భంగా చవితి వేడుకలు అంబరాన్నంటాయి. చలువ పందిళ్లు, మండపాల వద్ద వివిధ రూపాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వెరసి గ్రామ గ్రామాన ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.

- ప్రణమిల్లిన భక్తజనం
- వాడవాడలా అంబరాన్నంటిన చవితి వేడుకలు
- భారీ ఎత్తున కొలువుదీరిన గణనాథులు


మాడుగుల రూరల్: తెలకల దీపం కమ్యూనిటీ హాలులో..


మాడుగుల రూరల్: కె.జె.పురం ప్రధాన కూడలిలో గణనాథుడు

నర్సీపట్నం/మాకవరపాలెం: వినాయక చవితి వేడుకలను నర్సీపట్నం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఊరు..వాడలలో ఉత్సవ శోభ నెలకొంది. పట్టణంలోని పలు వార్డుల్లో చవితి పందిళ్లు నిర్మించి వివిధ రూపాల్లో రూపొందించిన వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. జై గణేశా.. జై జైగణేశా నామస్మరణతో పట్టణం మారుమోగింది. నవరాత్రులను పురస్కరించుకుని ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని బలిఘట్టంకు చెందిన సంస్కృతి చారిటబుల్ సేవా సంఘం వారు బీసీ కాలనీ వినాయక ఆలయం వద్ద రైతు వేషధారణలో రూపొందించిన 10 అడుగుల మట్టి విగ్రహాన్ని, నూకాంబిక యూత్ వారు అయ్యరక వీధిలో 18 అడుగులు, వానపల్లి వాసు నాణేలతో రూపొందించిన మూడడుగుల వినాయక విగ్రహాన్ని ప్రశాంతినగర్‌లో ఏర్పాటు చేశారు. బలిఘట్టం గాంధీబొమ్మ సెంటర్‌లో వినాయక విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్ల స్టాండ్ సెంటర్‌లో మంగళవా రం భారీ ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు.

రోలుగుంటలో 39 మంది భక్తులు వినాయక మాలధారణ

బుచ్చెయ్యపేట/రోలుగుంట/రావికమతం: బుచ్చెయ్యపేట మండలం వడ్డాది మేజర్ పంచాయతీ పెదబజారు వీధిలో కోనేటి వెంకటేష్ మట్టితో తయారు చేసిన జింకపై వెళ్తున్న గణేష్ విగ్రహం పలువురిని ఆకట్టుకుంది. తొలిరోజు పలు వీధుల్లోను, ఇళ్లలో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఊరేగించి పుణ్య నదుల్లో నిమజ్జనం చేశారు.

» రోలుగుంట వినాయక ఆలయం వద్ద సిద్ధి వినాయక సంఘం ఆధ్వర్యంలో 39 మంది భక్తులు వినాయక మాలలు ధరించారు. ఉత్సవాలులో భాగంగా స్థానిక పాత రామందిరం వద్ద రాక్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం, అల్లూరి సీతారామరాజు యూత్ ఆధ్వర్యంలో గురువారం అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తామని, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి ప్రసాదం స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

» రావికమతం మండలం కొత్తకోట శివాలయం వీధిలో సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 30 అడుగుల భారీ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చినపాచిలలో ఎస్‌వీ ఎస్‌వీ యూత్, సొసైటీ చైర్మన్ తదితరులు వినాయకుని చరిత్ర తెలుపుతూ ఏర్పాటు చేసిన సెట్టింగ్ పలువురిని ఆకట్టుకుంది. కొత్తకోటలో బాలసిద్ధి వినాయక యూత్ సభ్యులు నూతన మంచినీటి ట్యాంకర్ ఏర్పాటు చేసి గ్రామస్తులకు మంచినీరు సరఫరా చేశారు.

డిప్యూటీ సీఎం ప్రత్యేక పూజలు

మాడుగుల/దేవరాపల్లి/మాడుగుల రూరల్/కె.కోటపాడు/చీడికాడ: దేవరాపల్లి మండలం స్థానిక యూత్ ఆధ్వర్యంలో తారువలో వినాయక చవితి వేడుకల్లో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, రమణమ్మ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. దేవరాపల్లి నాయుడువీధి లవ్‌లీ బాయ్స్ యూత్ ప్రత్యేక సెట్టింగ్‌లతో ఏర్పాటు చేసిన మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు వినాయకుని దర్శించుకుని పూజలు చేశారు.

» మాడుగుల పట్టణం మూడు రోడ్లు జంక్షన్‌లో బాలవినాయక సేవా సంఘం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. మాడుగుల మండలం జె.డి.పేటలో గణనాథుడికి వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, సర్పంచ్ కోశిరెడ్డి కృష్ణమూర్తి, పూజలు చేశారు. ఎం. కోడూరు సతకంపట్టు వద్ద ఫెర్‌బాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు దర్శించుకున్నారు. కె.జె.పురంలో యూత్ సంఘాలు, కళాశాల, పాఠశాల విద్యార్థులు వినాయక ఉత్సవాలు నిర్వహించారు. తెలకలదీపం కమ్యూనిటీ హాలులో గణేష్ విగ్రహానికి సర్పంచ్ రమణబాబు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.

» కె.కోటపాడు మండలం పాచిలవానిపాలెంలో మహిళలు సామూహిక వినాయక పూజలు చేశారు. వీరికి భక్తుడు పాచిల త్రినాథ్ 101 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి గండి సత్యనారాయణ, రొంగలి నర్సింగరావు, పాచిల దేముడుబాబు సహాయ సహకారాలు అందించారు.

» చీడికాడ మండలంలోని పలు గ్రామాల్లో భారీ వినాయక ప్రతిమలను ఉత్సవాలకు ఏర్పాటు చేశారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన భారీ గాలివానకు పలు మండపాలు దెబ్బతినడంతో వాటిని మంగళవారం తిరిగి పునర్నిర్మించారు. ఆయా మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నారు.


చోడవరం స్వయంభూ విఘ్నేశ్వరాలయంలో స్వామివారికి పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ


రావికమతం:చినపాచిలలో వినాయకుని ఇతివృత్తం తెలుసుకునేలా విగ్రహాల ఏర్పాటు


రావికమతం వినాయక ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్న భక్తులు


నర్సీపట్నం: బలిఘట్టం బీసీ కాలనీలో రైతు వేషధారణలో 10 అడుగుల మట్టి విగ్రహం


నర్సీపట్నం: బలిఘట్టం గాంధీ బొమ్మ సెంటర్‌లో నాణేల రూపంలో..


నర్సీపట్నం: అయ్యరక వీధిలో 18 అడుగుల వినాయక విగ్రహం


నర్సీపట్నం: బలిఘట్టం గాంధీ బొమ్మ సెంటర్‌లో కూర్మావతారంలో వినాయక విగ్రహం


బుచ్చెయ్యపేట: అప్పంపాలెంలో వినాయకుడి ఊరేగింపు


దేవరాపల్లి: విగ్రహం ఊరేగింపులో యువకులతో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరరావు


మాడుగుల: వినాయకుడిని ఊరేగిస్తున్న భక్తులు


రావికమతం: కొత్తకోటలో నూతన ట్యాంకర్‌తో నీటి సరఫరా చేస్తున్న బాలసిద్ధి వినాయక యూత్


చీడికాడ: దిబ్బపాలెం రామాలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ బొజ్జగణపయ్య


బుచ్చెయ్యపేట: వడ్డాదిలో మట్టితో తయారు చేసిన వినాయకుడు

మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ

- నియోజకవర్గ స్థాయి పోటీలకు పలువురి విద్యార్థుల ఎంపిక


కొరువాడ విద్యార్థులతో హెచ్‌ఎం, పీడీ


గవరవంరం విద్యార్థులతో ఉపాధ్యాయులు



రోలుగుంట: ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు


ఎ. కొత్తపల్లి విద్యార్థులతో హెచ్‌ఎం స్వర్ణలత

కె.కోటపాడు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్‌లో ఈ నెల 16, 17 తేదీల్లో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో కొరువాడ హైస్కూల్ ప్రతిభ చాటారు. అండర్-14,17 బాల, బాలికల విభాగాల్లో చీడికాడలో నిర్వహించే నియోజకర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని పీడీ దేముళ్లు తెలిపారు. హెచ్‌ఎం కమలా కుమారి, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

రోలుగుంట: మండల స్థాయి క్రీడా పోటీల్లో అండర్ - 17 విభాగంలో రాణించి బి.బి.పట్నం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు హెచ్‌ఎం ఎస్. అప్పారావు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పోటీల్లో పాల్గొంటారని పి.డి. కె.సావిత్రి తెలిపారు.

దేవరాపల్లి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 15,16 తేదీల్లో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో ఎ. కొత్తపల్లి హైస్కూల్ ప్రతిభ చాటారు. చీడికాడలో నియోజకవర్గ స్థాయి పోటీలకు అండర్- 14, 17 బాల,బాలికల విభాగాల్లో 35 మంది క్రీడాకారులు అర్హత సాధించారు. వీరితోపాటు పీడీ కె. సూర్యప్రకాష్‌ను హెచ్‌ఎం వై. స్వర్ణలత, సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ అభినందించారు.

చోడవరం రూరల్: గవరవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయి స్కూల్ గేమ్స్‌లో అండర్ -14, 17 విభాగాల్లో ప్రతిభ చూపి నియోజక వర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో లక్ష్మీపురం, గోవాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలు, చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించారు. వీరితోపాటు పి.డి. మోహన్‌ను హెచ్‌ఎం జి.జె.సుందర్‌సింగ్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

మేలు జాతి పాడి పశువుల పెంపకానికి చర్యలు

- విశాఖ డెయిరీ చైర్మన్ ఆనంద్‌కుమార్


మాట్లాడుతున్న విశాఖ డెయిరీ చైర్మన్ ఆనంద్‌కుమార్

చోడవరం: మేలుజాతి పాడిపశువుల పెంపకంపై పాల ఉత్పత్తిదారులకు అన్ని సంఘాల్లో అవగాహన కల్పించాలని విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ కోరారు. అంబేరుపురంలో పాల సంఘాల అధ్యక్షులు, సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రైతూ రోజుకు పది లీటర్లు తగ్గకుండా పాల సరఫరా చేసే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. సంఘాల్లో అనవసర ఖర్చులు తగ్గించి, సభ్యుల అభివృద్ధికి అవసరమైన నిధులు ఖర్చు చేయాలన్నారు. ఆడపెయ్యిల ఉత్పత్తికి అవసరమైన చర్యలు, డాక్టర్ల సలహాలు తీసుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. విశాఖ డెయిరీ డైరెక్టర్లు, పాల సంఘాల అధ్యక్షులు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా మమేకం కావాలి

- కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ దిశానిర్దేశం


కార్యక్రమానికి హాజరైన కన్వీనర్లు, గృహసారథులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న విప్ ధర్మశ్రీ

రావికమతం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లదే కీలక పాత్ర అని, గ్రామాల్లో అందరికీ సేవలందిస్తున్నట్టే పార్టీలకతీతంగా అందరితో మమేకం కావాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. మంగళవారం గర్నికంలో వారితో ప్రత్యేక సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందాయో లేదో తెలుసుకుని ఏమైనా అవసరమైతే, వాటిని అందించేందుకు కృషి చేయాలన్నారు. అందరితో మమేకమయ్యేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి జ్ఞప్తికి ఉంచుకోవాలన్నారు. చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చేసిన అవినీతి, ఆయన ముఖ్యమంత్రిగా చేసిన 13 సంతకాలు, ఐటీ, ఈడీ ఏవిధంగా దర్యాప్తు చేస్తుందో అందరికీ అర్థమయ్యేలా వివరించాలన్నారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సెంట్రల్ జైల్‌లో ములాఖత్, ఆపై మిలాఖత్ ఏ విధంగా అయ్యారో వివరించాలన్నారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యగా ఉన్న బీఎన్‌రోడ్డు డిసెంబర్‌లోగా పూర్తవుతుందని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు చొక్కాకుల వెంకట్రావు, జెడ్పీటీసీ తలారి రమణమ్మ ఆదిమూర్తి, ఎంపీపీ పైల రాజు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, మాజీ జెడ్పీటీసీ ఆశరి వాసుగోవిందరావు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

- నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రమీలా గాంధీ


చోడవరంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రమీలా గాంధీ

చోడవరం: ఓటర్ల జాబితా పరిశీలన పూర్తి పారదర్శకంగా జరిగిందని, అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీల నాయకులు తెలపాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, చోడవరం నియోజకవర్గం ఎన్నికల అధికారి ప్రమీలాగాంధీ అన్నారు. మండలంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ల జాబితాపై మంగళవారం ఆమె స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశమయ్యారు. గ్రామాల వారీగా ఇంటింటికీ వెళ్లి బీఎల్వోలు పరిశీలన చేశారన్నారు. ఎక్కడైనా ఇంకా అనుమానాలు ఉంటే, వెంటనే తెలియజేయాలన్నారు. తహసీల్దార్ తిరుమలబాబు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మాడుగుల: ఓటరు సర్వే పారదర్శకంగా చేస్తున్నామని తహసీల్దారు పీవీరత్నం తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల సర్దుబాటు గురించి వివరించారు.

అర్హులకే సంక్షేమ పథకాలు


పింఛను నగదు అందిస్తున్న హరిబాబు

మాకవరపాలెం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని తూర్పుకాపు సంఘ మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు కోరారు. తామరం సచివాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్లను మంగళవారం ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.